www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 4 నవంబర్ 2023
5
డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ కోనసీమ

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - అంబాజీపేట

రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు పుల్లేటికుర్రు హైస్కూల్లో టెన్త్ విద్యార్థిని గొర్రెల శ్రీలక్ష్మి, 9వ తరగతి విద్యార్థిని మానేపల్లి హర్షవర్ధిని ఎంపికైనట్లు హెచ్ఎం కె.సూర్య కనకదుర్గ శుక్రవారం తెలిపారు. గత నెల 28న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-17 జిల్లా పోటీల్లో ఎంపికై డిసెంబర్లో అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పిఇటి అందె సూర్యనారాయణ తెలిపారు. క్రీడాకారులను సర్పంచ్ జల్లి బాలరాజు ఎంపిటిసి సభ్యులు వడలి కష్ణమూర్తి, పబ్బినీడి రాంబాబు, కుసుమ వెంకటేష్, పిఎసిఎస్ ఛైర్పర్సన్ నందుల ఆదినారాయణ, ఉప సర్పంచ్ వీరా రవి, ఉపాధ్యాయులు, స్థానికులు అభినందించారు.

ఎంపికైన పుల్లేటికుర్రు విద్యార్థులతో కోచ్

సమస్యల పరిష్కారానికి పోరాటం

- వేధింపులకు గురి చేస్తే సహించేది లేదు
- మోడీ ప్రయివేటీకరణ విధానం
- ఓట్ల కోసమే జగన్ హామీ
- డిసెంబర్లో నిరవధిక సమ్మె
- అంగన్వాడీల జిల్లా మహాసభలో ప్రముఖులు

ప్రజాశక్తి-మండపేట

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుంటే డిసెంబర్లో నిరవధిక సమ్మె చేపడతామని పలువురు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పట్టణంలో ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన జిల్లా అంగన్వాడీల మొదటి మహాసభ సిఐటియు యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కె.కృష్ణవేణి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎంఎల్సి ఇళ్ల వెంకటేశ్వరరావు, అంగన్వాడీల రాష్ట్ర అధ్యక్షురాలు బేబీరాణి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మలు పాల్గొన్నారు.

మండపేటలో పట్టణంలో నిర్వహించిన అంగన్వాడీల ర్యాలీ, పాల్గొన్న ఎంఎల్సి ఐవి తదితర నాయకులు, (ఇన్సెట్)లో వేదికపై అంగన్వాడీల సాంస్కృతిక ప్రదర్శన

అంగన్వాడీలకు గౌరవమూ లేదు, వేతనమూ లేదు

ఎంఎల్సి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 1975లో ఐసిడిఎస్ను కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రారంభించిందని తర్వాత ఈ పథకాన్ని ప్రధానమంత్రి పోషణ పథకంగా మార్చారన్నారు. 13 లక్షల అంగన్వాడీ కేంద్రాల ద్వారా మాత శిశు సేవలు ప్రజలకు అందుతున్నాయన్నారు. ప్రభుత్వం నీతి ఆయోగ్ ప్రవేశ పెట్టిన తర్వాత సక్షేమ బడ్జెట్ ను కుదించిందన్నారు. తరువాత ప్రధాని మోడీ మిషన్ మోడ్లోకి మార్చి ప్రభుత్వం ఆ బాధ్యతలను తప్పుకునేలా చేశారన్నారు. జనం కదిలితే పాలకులకు భయం పుట్టుకుంటుందని మాజీ సిఎం చంద్రబాబు హయాంలో పెద్ద ఎత్తున ఉద్యమం లేవదీసిందన్నారు. ప్రస్తుతం అంగన్వాడీలకు గౌరవం, వేతనమూ లేవన్నారు. ఓట్ల కోసమే 2019లో జగన్ అంగన్వాడీలకు ఎన్నికల హామీ ఇచ్చారన్నారు. తెలంగాణా కంటే ఎక్కువగా రూ.వెయ్యి ఇస్తానన్న ఆయన హామీని తుంగలోకి తొక్కారన్నారని, సమస్యలపై పోరాడుతుంటే కేసులుపెట్టి భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని కేసులకు తాము భయపడేది లేదన్నారు.

అంగన్వాడీలపై నిఘా పెంచారు

అనంతరం సిఐటియు రాష్ట్ర నాయకులు బేబీరాణి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పెద్దన్నగా వుంటానని గద్దెనెక్కిన సిఎం జగన్ అంగన్వాడీ సమస్యలను కనీసం అసెంబ్లీలో చర్చకు కూడా తీసుకురాలేదన్నారు. అనేక సమస్యలపై పోలీస్స్టేషన్కు వచ్చేవారి సమస్యలు పట్టించుకోకుండా అంగన్వాడీలు ఏంచేస్తున్నారోనంటూ వారిపై నిఘా పెంచారన్నారు. ప్రభుత్వం ఐసిడిఎస్ నిర్వీర్యానికి పాల్పడుతూ బడ్జెట్ తగ్గిస్తోందన్నారు. 2011 తర్వాత వేతనాలు పెంచలేదు సరికదా అంగన్వాడీ ఉద్యోగాలను అంగడిలో సరుకుగా అమ్ముకుంటున్నారన్నారు. పోరాటానికి పుట్టినిల్లు అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెరగాల్సింది పోయి తగ్గుతున్నాయన్నారు. ఫుడ్ కమిషనర్ విజయ ప్రతాప్ రెడ్డి తదితరులు అంగన్వాడీలను వేధింపులకు గురి చేస్తున్నారన్నారని ఇటువంటి వాటిని సహించేది లేదన్నారు. కేంద్రం మహిళలను కించపరుస్తుందని రెజ్లర్లు, మణిపూర్ సంఘటనలు దీనికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర విభజన హామీలను కేంద్రం తుంగలో తొక్కినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించు కోకపోవడం దారుణమన్నారు. అంగన్వాడీలకు పెన్షన్, సంక్షేమ పథకాలు అందించడం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఓట్లతో తగిన బుద్ధి చెబుతామన్నారు.

ఐసిడిఎస్ను కాపాడుకోవడం అందరి బాధ్యత

యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరావమ్మ మాట్లాడుతూ మాతాశిశు మరణాలను తగ్గించడానికి కృషి చేస్తున్న ఐసిడిఎస్ను కాపాడుకోవడం అందరి బాధ్యతన్నారు. సెంటర్ల కుదింపు అడ్డుకోవడంకోసం పోరాటాలు జరిగాయని దీంతో ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. ప్రైవేటీకరణ విధానాలతో మోడీ ప్రభుత్వం ముందుకు పోతూ ప్రజల హక్కులను హరిస్తోందన్నారు. దేశంలో రైల్వే, స్టీల్ ప్లాంట్, బ్యాంకింగ్ తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీ కరించడంతో బాటు 44 లేబర్కోడ్లను రద్దు చేసిందన్నారు. హక్కుల కోసం పోరాటం చేస్తున్న వారిపై ఇడి, సిబిఐ కేసులు పెడుతుందన్నారు. విద్యుత్, గ్యాస్ ఛార్జీలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తోందన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు టిఎ, హెచ్ఆర్ఎ చెల్లించాలని లేని పక్షంలో డిశంబరు లో దేశ వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తొలుత స్థానిక బస్టాండ్ నుంచి కలువపువ్వు సెంటర్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. కళాకారుల దేశభక్తి గీతాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు కొవ్వూరు గోపాలకష్ణారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శులు నూకల బలరాం, దుర్గా ప్రసాద్, అంగన్వాడీ సిఐటియు నాయకులు రాణి, వెంకట దుర్గా, లక్ష్మి, సుజాత, నూకరత్నం,ఆదిలక్ష్మి, గంగాభవాని, బేబీ, సత్యవేణి, నరేంద్ర కుమార్, సత్యవేణి తదితరులు పాల్గొన్నారు. బహిరంగ సభ అనంతరం ప్రతినిధులు సభ నిర్వహించారు.

మాట్లాడుతున్న ఎంఎల్సి ఐవి, పాల్గొన్న అంగన్వాడీ,సిఐటియు నాయకులు

బహిరంగ సభకు తరలివచ్చిన అంగన్వాడీలు

ఎన్నికల నిర్వహణకు పటిష్ట ప్రణాళిక

ప్రజాశక్తి-అమలాపురం

వచ్చే ఏడాదిలో నిర్వహించనున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా, సజావుగా నిర్వహించేందుకై పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా మరియు పోలీసు ఉన్నతాధికారులు అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి మొట్ట మొదటిగా సన్నద్ధత చర్యలపై వివిధ జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్లతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా జాయిం ట్ కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నెల 9న చెన్నై లో భారత ఎన్నికల సంఘం సమావేశం ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ముందస్తుగా ఈ సమావేశం ఏర్పాటు చేసిందన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సంక్షిప్త సవ రణ ప్రక్రియలో పురోగతిని సాధించి ఖచ్చితత్వంతో ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగు ణంగా నివేదిక రూపొందించాలని ఆదే శించారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రిసెప్షన్ స్ట్రాంగ్ రూమ్, డిస్పాచ్, ఓట్ల లెక్కింపు కేంద్రాలను స్థానిక శ్రీనివాస ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాల నందు ఏర్పాటు కు యోచన చేస్తున్నట్లు ఆమె తెలి పారు. ఎన్నికల ప్రవర్తన నియమా వళి సక్రమంగా అమలు పరిచేందు కు మండలాలు వారిగా బందాలను నియమించాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాల లొకేషన్లు కమ్యూ నికేషన్ ప్లాన్లు రూపొందించాలన్నా రు. జిల్లా ఎస్పి ఎస్.శ్రీధర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని సక్రమంగా అమ లుపరచడంలో పోలీస్ యంత్రాంగం కీలకంగా వ్యవహరి స్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తి బాబు, అదనపు పోలీస్ సూపరింటెండెంట్ ఎస్ ఖాదర్ భాషా తదితరు లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా జెసి, పాల్గొన్న ఎస్పి తదితరులు

'పొలంబడి'లో రైతులకు సూచనలు

ప్రజాశక్తి-అయినవిల్లి

సిరిపల్లి గ్రామ వ్యవసాయ క్షేత్రంలో వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమం శుక్రవారం మండల వ్యవసాయాధికారి వై.శోభ అధ్యక్షతన నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ సిజన్ లో వారంలో ప్రతి శుక్రవారం పొలంబడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సీజన్ లో మొత్తం 14 వారాలు ఈ పొలంబడి నిర్వహించామన్నారు. సాగు ఖర్చును తగ్గించుకొని అధిక దిగుబడి పెంచుకునే దిశగా రైతులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో పీడీ ఎటియం ఎవై. జ్యోతిర్మయి, జిల్లా వనరుల కేంద్రం నుండి ఎడిడి రాజశేఖర్, ఎఒ మనోహర్, శాస్త్ర వేత్త ప్రదీప్, విఎఎ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సూచనలు ఇస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

విఘ్నేశ్వరుని దర్శించుకున్న ప్రాంతీయ సంయుక్త కమిషనర్

ప్రజాశక్తి-అయినవిల్లి

అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని శుక్రవారం ప్రాంతీయ సంయుక్త కమిషనర్, రాజమహేంద్రవరం యం.సురేష్ బాబు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.వీరికి ఆలయ ఛైర్మన్ గుత్తుల నాగబాబు, ధర్మకర్తలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వీరికి అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి శేష వస్త్రాలతో సత్కరించారు.

తుప్పల్లో వదిలేసిన ఆడ శిశువు

నల్లావారిపేట శివారులో ఆడశిశువు లభ్యం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

తీర గ్రామమైన ఎన్. కొత్తపల్లి పంచాయతీ నల్లా వారి పేట శివారులోని చెట్ల తుప్పల్లో శుక్రవారం తెల్లారేసరికి జన్మించి ఒక రోజు వయసున్న ఒక ఆడ శిశువు ఏడుస్తూ కనిపించింది. గమనించిన స్థానికులు ఎఎన్ఎం, పోలీసులకు సమాచారం ఇచ్చి శిశువును దగ్గరలో ఉన్న ఎస్.యానాం పిహెచ్సికి తరలించారు. అక్కడి వైద్యులు శిశువుకు వైద్య సేవలు అందించి శిశువు ఆరోగ్యంగా ఉన్నట్టు తెలిపారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో అమలాపురం రూరల్ సిఐ పి.వీరబాబు ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ జి. వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. శిశువు ఆచూకీ తెలిసినవారు స్థానిక ఎస్ఐ సెల్ నెం.944 090 4852 కు గాని రూరల్ సిఐ సెల్ నెం.944079 6525 నెంబర్కు ఫోన్ చేసి తెలియపరచాలని ఎస్ఐ కోరారు.

కార్టూ'నిజం'



మద్దతు ధర అందేలా చూడాలి

ప్రజాశక్తి-మండపేట

ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు సిబ్బందివారికి వారి విధులకు అనుగుణంగా పనిచేయాలని, రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను అందే విధంగా చూడాలని మండల వ్యవసాయ అధికారి కె.ప్రభాకర్ పేర్కొన్నారు. రాయవరం మండలంలోని రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలుపై టెక్నికల్ అసిస్టెంట్లకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు, హెల్పర్లకు, గ్రామ వ్యవసాయ సహాయకులకు గ్రామ రెవెన్యూ అధికారులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి కె.ప్రభాకర్ శుక్రవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 14643 ఎకరాలలో వరి పంటను వేయడం జరిగిందని 19 రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. సాధారణ రకమునకు 75 కేజీలు బస్తాకు 1637, సన్న రకాలకు (ఎ గ్రేడ్)కు రూ.1652గా మద్దతు ధరగా నిర్ణయించడం జరిగినది. టెక్నికల్ అసిస్టెంట్లు విధి ప్రకారంగా ధాన్యం శాంపిలను సేకరించడం, వాటి యొక్క నాణ్యత ప్రమాణాలను చూసి నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్నట్లయితే వాటిని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా చేయాలన్నారు. నాణ్యత ప్రమాణాల ఏ విధంగా చూడాలనే దానిపై సివిల్ సప్లైస్ సంబంధించి టెక్నికల్ అసిస్టెంట్ శివ కృష్ణ వివరించారు. తహశీల్దార్ ప్రకాష్ బాబు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వ్యవసాయ, రెవెన్యూ, కోపరేటివ్ శాఖ, పౌర సరఫరాల శాఖలకు సంబంధించిన సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులు రైస్మిల్ కు వచ్చిన ధాన్యం లోడును వెంటనే అన్లోడ్ అవే విధంగా చూడాలని, లాగిన్ లో అప్రూవల్ చేసి మిల్లర్ చేకూడా వచ్చిన ధాన్యానికి ఎకనాలజిమెంట్ చేయించాలన్నారు.

శిక్షణ కేంద్రంలో మాట్లాడుతున్న అధికారులు

3,6,9 తరగతి విద్యార్థులకు 'ఎస్ఇఎఎస్' పరీక్ష

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని 3,6,9 తరగతి విద్యార్థులకు స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షను శుక్రవారం అమలాపురం మండలంలోని ప్రభుత్వం నిర్ణయించిన పాఠశాలల్లో నిర్వహించినట్లు ఎంఇఒ సూర్యప్రకాష్ తెలిపారు. 3వ తరగతికి ప్రాథమిక అక్షరాస్యత, అంకగణిత ప్రక్రియ,6,9 తరగతులకు భాష, గణితం అంశాలను సర్వే చేయుట జరిగిందన్నారు. మండలానికి సంబంధించి 3వ తరగతి విద్యార్థులు 481 మంది, 6వ తరగతి విద్యార్థులు 564 మంది,9వ తరగతి విద్యార్థులు 670 మంది, మొత్తం 1715 మంది విద్యార్థులు ఈ పరీక్ష లో పాల్గొన్నారని తెలిపారు. **ఆత్రేయపురం** మండలంలో ఎంపిక చేయబడిన అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో 'రాష్ట్ర విద్యా సాధనా సర్వే (ఎస్ఇఎఎస్) పరీక్షలు నిర్వహించామని ఎంపిడిఒ నాతిబుజ్జి శుక్రవారం అన్నారు. విద్యా వ్యవస్థ బలాలు మరియు బలహీనతలు అంచనా వేయడానికి, లోపాలను గుర్తించి, గుణాత్మక విద్యను అందించే ప్రక్రియలో భాగంగా 3వ తరగతి విద్యార్థులకు ప్రాథమిక అక్షరాస్యత మరియు అంకగణిత ప్రక్రియపై, 6 మరియు 9 తరగతుల విద్యార్థులకు భాష, తెలుగు, ఇంగ్లిషు, గణితంపై విద్యార్థులకు సామర్థ్య పరీక్ష నిర్వహించామని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు వర ప్రసాదరావు, పచ్చా సాహెబ్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం మండలంలో ఒక పాఠశాల్లో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

వైసిపి ప్రభుత్వం నాలుగున్నరేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి శూన్యమని ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు, అమలాపురం పార్లమెంటరీ టిడిపి ఇంచార్జ్ గంటి హరీష్ మాధుర్ అన్నారు. ఆదివారం కపిలేశ్వరపురం మండలంలోని తాతపూడి గ్రామంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు జగ్గం శెట్టి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటికి పర్యటించి ప్రజా వ్యతిరేక విధానాలను, ప్రజలకు వివరించారు. చంద్రబాబు మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ముత్యాల వెంకటరావు, బలవ రెడ్డి సత్తిబాబు, సాక శ్రీనివాస్ , కొప్పిశెట్టి వాసు, కుంచె ప్రసన్నకుమార్, మేక ప్రసాద్ తదితరులు, పాల్గొన్నారు. **అంబాజీపేట** బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ పేరు తో టిడిపి తలపెట్టిన కార్యక్రమానికి ప్రజలలో మంచి స్పందన లభిస్తోందని టిడిపి జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధి డివివి.సత్యనారాయణ అన్నారు. 150 బూత్ కన్వీనర్ రంకిరెడ్డి వీర్రాజు ఏరియాలో శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు.పార్టీనాయకులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ వేగుళ్ల, టిడిపి నాయకులు

నియోజకవర్గంలో 17,667 ఇళ్ల స్థలాల మంజూరు

ఎంఎల్ఎ జగ్గిరెడ్డి

ప్రజాశక్తి-ఆలమూరు

పల్లెలు నిర్మాణానికి శ్రీకారం చుడుతూ నియోజకవర్గంలో 17,667 మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేసి పంపిణీ చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి, ఆర్డిఓ ఎం.ముక్కంటి అన్నారు. శుక్రవారం మండలంలోని జొన్నాడ, గుమ్మిలేరు, ఆలమూరులలో జగనన్న నవరత్నాల్లో భాగంగా సుమారు 2 వేలు ఇళ్లస్థలాలకు సంబంధించి లబ్ధిదారులందరికీ పట్టాలు పంపిణీ ఆయా లేఅవుట్ లలో వారు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ అర్హులు అందరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమన్నారు. పట్టా మంజూరైన వారందరికీ అధికారులు ఇప్పటికే సమాచారం ఇచ్చారన్నారు. అనివార్య కారణాలవల్ల నిర్ణీత సమయానికి రాలేని అర్హులు స్థానిక అధికారులను కలిసి పట్టాలు పొందాలని ఆయన కోరారు. ఈ స్థలాలు అత్యంత అనువుగా ఉండే విధంగా పూర్తిగా చదును చేసిన భూభాగంలో సర్వే ద్వారా ఇళ్ల స్థలాలను విభజించి, ప్రత్యేక రహదారులను ఏర్పాటు చేసి, రాళ్లు నాటారన్నారు. అత్యధికంగా ఒక్క గుమ్మిలేరులోనే మండల పరిధి 12 గ్రామాలకు సంబంధించి అర్హులను గుర్తించి 1300 మందికి ఇళ్ల స్థలాలను ఏర్పాటు చేశామన్నారు. ఇది మండలంలో అత్యంత ప్రధాన జగనన్న లే అవుట్ గా గుర్తింపు పొందిందన్నారు. అలాగే ఇతర గ్రామాల్లోనూ అనువైన ప్రదేశాలను గుర్తించి లేఅవుట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జెడ్పిటిసి సభ్యురాలు తోరాటి సీతామహాలక్ష్మి, సర్పంచ్ కట్టా శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ నాంద్ర నాగమోహన్ రెడ్డి, తహశీల్దార్ ఐపి.శెట్టి, జగనన్న భూసర్వే డిటి జానకి రాఘవ, మండల సర్వేయర్ ఎ.సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జొన్నాడలో ఇళ్ల పట్టా అందజేస్తున్న ఎంఎల్ఎ జగ్గిరెడి

ప్రభుత్వ పథకాలపై లబ్ధిదారులకు అవగాహన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ శ్రీకాంత్ శుక్రవారం పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల ద్వారా ఎంత మేర లబ్ధి పొందారో లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. విలసవిల్లి లో శుక్రవారం సర్పంచ్ సలాది ఊర్మిళదేవి అధ్యక్షతన నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, మునిపల్లి సర్పంచ్ యర్రంశెట్టి రామచంద్రరావు, ఎంపిటిసి కొంకి ఏడుకొండలు, వైసిపి మండల అధ్యక్షుడు బద్రి, బాబ్జి,గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, యువజన విభాగం మండల అధ్యక్షుడు ఓగూరి విజయ కుమార్, సచివాలయాల మండల కన్వీనర్ కోటుం లోవరాజు, ఎంపిడిఒ కెవి.ప్రసాద్, ఇఒపిఆర్డి కెఎస్.గౌరీ, సభ్యులు కుమారి, ఆయా శాఖల అధికారులు, వైసిపినాయకులు తదితరులు పాల్గొన్నారు.


సంక్షేమ లబ్ధిపత్రాన్ని అందజేస్తున్న డాక్టర్ శ్రీకాంత్, సంపదరావు, ఊర్మిళాదేవి

హంసవాహనంపై వెంకన్న దర్శనం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 11వ వార్షిక బ్రహ్మోత్సవాలు రెండవ రోజు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి స్వామివారికి విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము, పంచామత మండపారాధన, ప్రధాన హోమాలు గోదావరీ నదీ జల సంగ్రహణ, మహా స్నపనము, లక్ష కుంకుమార్చన తదితర కార్యక్రమాలు పండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు జరిపించారు. ఆలయ ఇఒ సత్యనారాయణ రాజు, హైమ పార్వతి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సాయంత్రం అర్చకులు వేద పండితులు స్వామివారికి స్వస్తి వాచనము, ప్రధాన హోమం, మహాలక్ష్మీ హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన యాత్రికులకు తీర్థప్రసాదాలు అందజేశారు. రాత్రి సరస్వతీ అలంకరణలో. హంస వాహనం పై తిరు మాడ వీధుల్లో వెంకన్న విహరించారు. వేల సంఖ్యలో యాత్రికులు రావడంతో ఆలయ ప్రాంగణం తో పాటు పరిసర ప్రాంతాలన్నీ నిండిపోయాయి.

హంసవాహనంపై ఊరేగుతున్న స్వామి వారు

హైదరాబాదులో అవార్డు అందుకుంటున్న ప్రణవి

చెముడులంక విద్యార్థినికి అభినందన

ప్రజాశక్తి-ఆలమూరు

ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో హైదరాబాద్లో 'మన సంస్కృతి - సాంప్రదాయం'పై జరిగిన ప్రతిభా పరీక్షలలో చెముడులంకకు చెందిన అడబాల ధర్మయ్య, సత్యవతి దంపతుల కుమార్తె ప్రణవి నాగదేవి ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించింది. ప్రణవికి హైదరాబాదులో ప్రముఖుల చేతుల మీదుగా గురువారం ప్రశంసా పత్రం, అవార్డు ప్రదానం చేశారు. శుక్రవారం విలేకరులతో విద్యార్థి ప్రణవి మాట్లాడుతూ స్థానిక ప్రైవేట్ స్కూల్లో 8వ తరగతి చదువుతు ఉపాధ్యాయుల సహకారంతో ఈ ఘనత సాధించినట్లు తెలిపింది. ప్రణవికిసర్పంచ్ తమ్మన శ్రీనివాస్, వైసిపి నేతలు దొండపాటి చంటి, అడబాల వీర్రాజు, దొండపాటి వెంకటేశ్వరరావు, దొండపాటి శ్రీను, పాలూరి రాధాకృష్ణ, నాగిరెడ్డి సత్య నారాయణ తదితరులు అభినందనలు తెలియజేశారు.

'జగనన్నకు చెబుదాం'లో సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఎంపిడిఒ నాతి బుజ్జి పంచాయతీ కార్యదర్శులు ఆదేశించారు శుక్రవారం. మండల పరిషత్ కార్యాలయములో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశము నిర్వహించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రతీ సచివాలయములో పెండింగ్ ఉన్న ఒటిఎస్ అమౌంట్ను క్లియర్ చేయాలని అందరు డిజిటల్ అసిస్టెంట్లను ఆదేశించారు. కార్యదర్శులు మరియు సచివాలయ సిబ్బందితో ప్రతి రోజు ఉదయం మధ్యాహ్నం మరియు సాయంత్రం జగనన్నకు చెబుదాం లాగిన్ ను ఓపెన్ చేసి చూడాలన్నారు. అన్ని పని దినాలలో మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు సచివాలయాల వద్ద స్పందనకు హాజరు కావాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష, హౌసింగ్, సోక పిట్ లు హౌసింగ్ స్టేజ్ అప్డేషన్లు, సచివాలయముల బిల్డింగ్లు ఇబిసి నేస్తం, వాహన మిత్ర మొదలగు అంశాలపై సమీక్ష చేశారు. నాడు-నేడు అన్ని పాఠశాలలోని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. సమావేశములో ఇఒపిఆర్డి డి.శ్రీనివాసరావు, మండల పరిషత్ పరిపాలనాధికారి టి.వి.సురేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు, అలమూరు

వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాలలో ఇద్దరు గాయపడ్డారు. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం లచ్చి పాలెం జంక్షన్ సమీపంలో 216 జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. హైవే పోలీసులు తెలిపిన వివరాల మేరకు కాకినాడకు చెందిన పినిపోతు రాంబాబు కాజులూరులోని తన అత్తవారి ఇంటికి వెళ్లాడు. తిరిగి కాకినాడ వెళ్తుండగా వెనుక నుంచి గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో రాంబాబుకు తీవ్ర గాయాలయ్యాయి. హైవే పోలీసులు ఆయన్ని కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అలమూరు మండలంలోని ఏలూరు కాలువ సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రగాయాలపాలయ్యాడు. హైవే పెట్రోలింగ్ పోలీసులు తెలిపిన వివరాలు...కడియం మండల కేంద్రానికి చెందిన పొడుగుమాటి తేజ కపిలేశ్వరపురం మండలం తాతపూడిలో వెల్డింగ్ పని చేసుకుంటున్నాడు. తన పని ముగించుకుని స్వగ్రామం బైక్‌పై వెళ్తే క్రమంలో ఎదురుగా వెళ్తున్న వాహనాన్ని తప్పించబోయి రోడ్డు మధ్యలో గల డివైడర్‌ను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తేజ తీవ్రగాయాలపాలయ్యాడు. క్షతగాత్రుని హైవే అంబులెన్స్‌లో రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించారు. కాగా అతని పరిస్థితి విషమంగా ఉందని వైద్య సిబ్బంది తెలిపారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక వెంకటేశ్వర స్వామి గుడి సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుదాఘాతానికి గురై మహిళా మతి చెందింది. స్థానిక వక్కలంక వారి వీధికి చెందిన కొల్లేటి వెంకటలక్ష్మి (46)అనే మహిళ సినిమా సెంటర్ వైపు వెళుతుండగా గేదెలు ఎదురుగా రావడంతో పక్కకు తప్పుకుని ట్రాన్స్‌ఫార్మర్‌ను పట్టుకుంది. దీంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ వి.సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం కేసులో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం మండలంలోని వేలంపాలెం గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇరువురిని అరెస్టు చేసినట్లు ఎస్ఇబి ఛటంగాయి తెలిపారు. చెప్పిన సత్యనారాయణ అనే వ్యక్తి 9 బ్రాండీ సీసాలతో అదుపులోకి తీసుకున్నామని, అలాగే ములకల అన్నవరం అనే వ్యక్తి వద్ద నుంచి మూడు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వీరిద్దరిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - గోకవరం

షార్ట్ సర్క్యూట్ కారణంగా తాటాకు ఇల్లు దగ్ధమైంది. స్థానికులు కథనం ప్రకారం.. .మండలంలోని గంగంపాలెం పంచాయతీ పరిధి ఠాకూర్ పాలెం గ్రామానికి చెందిన యలంపర్తి చిన్నాల దొరకి చెందిన తాటాకు ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధం అయింది. ఇంటి యజమాని కుటుంబీకులు కట్టుబట్టలతో మిగిలారు. ఆస్తి నష్టం సుమారు రూ.3 లక్షలుగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం తగినరీతిలో నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కుటుంబీకులు కోరారు. సంఘటనా ప్రాంతాన్ని తహశీల్దార్ శ్రీనివాస్ సందర్శించారు. అలాగే మండల సచివాలయ కన్వీనర్ దాసరి రమేష్, సుంకర వీరబాబు అగ్నిప్రమాదం బాధిత కుటుంబాన్ని పరామర్శించి కూరగాయలు, బియ్యం, వంట సామాగ్రి, కొంత నగదును అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దొడ్డి నాగేశ్వరరావు, చింతల అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. అలాగే టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ సంఘటన స్థలాన్ని సందర్శించి బాధితులకు ధైర్యం చెప్పి బియ్యం, బట్టలు, వంట సామాన్లు, రూ.5 వేల నగదు ను అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌విఎస్ అప్పలరాజు, ఉంగరాల రాము, పిల్లా వంటిబాబు, కొత్త కంచిరాజు, కంచుమర్తి రాఘవ, సాలాపు నలమహారాజు, ఉంగరాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపు నిర్వాహకుడు అరెస్టు

ప్రజాశక్తి - ఆలమూరు

మద్యం బెల్ట్ షాపు నిర్వాహకుని పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తూరు సెంటర్లో బెల్ట్ షాప్ నడుపుతున్నట్లుగా ముందస్తు సమాచారంతో బెల్ట్ షాపుపై దాడి చేశామన్నారు. ఈ దాడిలో గుత్తుల వీర వెంకటరమణ వద్ద 12 నిబ్బుల మందు సీసాలతోపాటు అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వ్యక్తిపై కులదూషణ కేసు నమోదు

ప్రజాశక్తి - బిక్కవోలు

కులం పేరుతో దూషించి చంపేస్తానని బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు బిక్కవోలు ఎస్ఐ బుజ్జిబాబు తెలిపారు. బిక్కవోలు గ్రామం రాజారావుపేటకు చెందిన గగ్గర వెంకటరాజు ఇటీవల ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడు. అతనిని పరామర్శించేందుకు గ్రామానికి చెందిన దూళ్ల రత్నరాజు వెళ్లాడు. ఆదేసమయంలో అతని వద్ద ఉన్న జల్లూరి వెంకన్న బాబు పరామర్శకు వెళ్లిన రత్నరాజును మా ఇక్కడ పరామర్శించడానికి రావడం ఏమిటని ప్రశ్నించి కులం పేరుతో దూషించాడని, మాట్లాడితే చంపేస్తానని బెదిరించినట్లు రత్నరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

'జగనన్న గోరుముద్ద' తనిఖీ

సామర్లకోట రూరల్ : స్థానిక జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్ద పథకం నిర్వహణను ఎంఇఒ వై.శివరామకృష్ణ శుక్రవారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనంలో, గుడ్లలో నాణ్యత లోపించిందని ఇటీవల జిల్లా మానవ హక్కుల సంఘం నాయకుడు ఫిర్యాదు మేరకు హెచ్ఎం యు.మీనామాధురితో కలిసి ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే భోజనాన్ని రుచిచూశారు. నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ శుక్రవారం పాఠశాలకు హాజరైన 421 మంది విద్యార్థులు భోజనం చేశారన్నారు. ఈ పాఠశాలకు బెండపూడి ఏజెన్సీ నుండి ఆహారం సరఫరా అవుతుందన్నారు. కోడి గుడ్లు ప్రభుత్వ ప్రమాణాలకు అనుకూలంగా ఉన్నాయన్నారు. తాలుక పాఠశాలలో నిర్వహిస్తున్న అదనపు తరగతి గదుల పనులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

సామర్లకోట రూరల్ : రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇచ్చేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు జెసి ఎస్.ఇలక్కియా అన్నారు. పెద బ్రహ్మదేవంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. దళారీ వ్యవస్థను అరికట్టేందుకు ప్రభుత్వం ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. కొనుగోళ్లలో సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ పుష్పమణి, ఎడిఎ జివి.పద్మశ్రీ, ఎఇ ఇమ్మిడిసెట్టి సత్య, ఎంపిటిసి సభ్యులు మలకల సూర్యారావు (సూరిబాబు), సొసైటీ అధ్యక్షుడు మలకల వరాలబాబు, ఆర్‌బికె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

4 ,5న ఓటర్ల నమోదు

కరప : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 4, 5తేదీల్లో ప్రత్యేక ఓటర్ల నమోదు చేపట్టామని తహశీల్దార్ పి.శ్రీనివాసరావు తెలిపారు. 2024 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవచ్చన్నారు. అలాగే మార్పులు చేర్పులకు అవకాశం ఉందన్నారు.

రైతులకు అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఏరువాక కేంద్రం, వ్యవసాయ పరిశోధన స్థానం, కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం(విజయవాడ) సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు వరి, అపరాలు, మొక్కజొన్న పంటల సాగు విధానాలపై రెండు రోజులపాటు నిర్వహించే రైతు సదస్సును శుక్రవారం వ్యవసాయ పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ పి.మునిరత్నం ప్రారంభించారు. అనంతరం జరిగిన సదస్సుకు ఆయన అధ్యక్షత వహించారు. కేంద్రీయ సమగ్ర సస్య రక్షణ కేంద్రం మొక్కల సంరక్షణాధికారి డాక్టర్ ఒ.వీరబాబు వ్యవసాయ శాస్త్రవేత్తలు వేదికపైకి ఆహ్వానించారు. వ్యవసాయ పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ పి.మునిరత్నం వరి, అపరాలు, మొక్కజొన్న పంటల్లో అధిక దిగుబడులు సాధించేందుకు యాజమాన్య పద్ధతులు, సస్య రక్షణ, ఎలుకల నివారణ వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు, ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్.నరసింహారావు మాట్లాడారు. ఎలుకల నిర్మూలనపై అవగాహన కల్పించారు. రైతుల ప్రయోజనార్థం ఎలుకల నివారణ,వరిలో బ్యాక్టీరియా ఎండు తెగులు నివారణకు సంబంధించిన సాంకేతిక బులిటెన్‌ను ఆవిష్కరించారు. ఈ సదస్సులో సహాయ మొక్కల సంరక్షణాధికారి డాక్టర్ కె.దక్షిణామూర్తి, వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ మానుకొండ శ్రీనివాస్, డాక్టర్ ఎ.సీతారామశర్మ, డాక్టర్ ఇ.సుధీర్ కుమార్, డాక్టర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న మునిరత్నం

కార్తీక మాసం ఏర్పాట్లపై సమావేశం

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం దేవస్థానంలో ఈనెల 14 నుంచి వచ్చేనెల 12 వరకు జరిగే కార్తీక మాసం ఏర్పాట్లపై దేవస్థానం ఇఒ ఎస్.ఆజాద్, చైర్మన్ ఐ.వి.రోహిత్ ఆధ్వర్యంలో దేవస్థానం, ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. కార్తీకమాసంలో అధిక సంఖ్యలో వచ్చేయాత్రికులకు, వారికి కల్పించాల్సిన సౌకర్యాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడారు. ముఖ్యంగా కార్తిక సోమవారాలు, పౌర్ణమి, ఏకాదశి రోజున పంపాలో నిర్వహించే తెప్పోత్సవం, జ్వాలా తోరణం, గిరి ప్రదక్షిణ వంటి పర్వదినాల్లో వచ్చే యాత్రికుల రద్దీ దృష్ట్యా మరిన్ని పకడ్బందీ ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్నారు. అందుకు తగ్గట్టుగా సదుపాయాలు కల్పించే క్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు దేవస్థానం అధికారులకు సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులను నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో దేవస్థానం ఎసి రమేష్‌బాబు, పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, ఫిషరీస్, విద్యుత్, పంచాయతీ, అగ్నిమాపక, వైద్య ఆరోగ్యశాఖ ఎపిఎస్ఆర్‌టిసి ఇతర శాఖల అధికారులు దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

ప్రయివేటు స్థలంలో ప్రభుత్వ భవనాలు

ప్రజాశక్తి - కడియం

ప్రభుత్వ భూముల్ని ప్రయివేటు వ్యక్తులు ఆక్రమించడం, ప్రయివేటు వ్యక్తుల భూముల్ని కొందరు భూబకాసురులు ఆక్రమించడం, దౌర్జన్యంగా స్వాధీనం చేసుకోవడం, నకిలీ పత్రాలు సృష్టించి దొంగ రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం లాంటి సంఘటనలు తరచూ చూస్తుంటాం. కాని కడియం మండలంలో దీనికి భిన్నంగా ఒక వ్యక్తికి సంబంధించిన స్థలంలో అధికారుల పర్యవేక్షణలో ప్రభుత్వ భవనాలు నిర్మించడం చర్చనీయాంశమైంది. మండలంలోని వేమగిరి గట్టు ప్రాంతంలో సర్వే నెంబర్ 354లో గల ప్రభుత్వ స్థలంలో మూడు ప్రభుత్వ భవనాలు నిర్మాణాన్ని ఏడాది క్రితం మొదలు పెట్టారు. సగానికి పైగా పనులు పూర్తి కావొచ్చాయి. జిల్లా ఉన్నతాధికారులు కూడా వీటి నిర్మాణాలను పర్యవేక్షించారు. సుమారు 118 గజాలకు సంబంధించిన సొంత స్థలంలో అక్రమంగా ప్రభుత్వ భవనాల నిర్మాణం చేపట్టారని, వాటిని వెంటనే తొలగించి న్యాయం చేయాలని స్థల యజమాని కడియం తహశీల్దారుకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఫిర్యాదుపై రెవెన్యూ అధికారులు విచారణ చేశారు. అక్రమణ జరిగినట్లు నిర్ధారించి నిర్మాణాలు నిలుపుదల చేయాలని, గుత్తేదారునకు బిల్లుల చెల్లింపులు ఆపాలని, ఆక్రమణలు తొలగించాలని ఎంపిడిఒ, మండల ఇంజినీరింగ్ అధికారులకు నోటీసులు ఇచ్చారు. సుమారు రూ.78 లక్షల అంచనాలతో ఈ పనులు చేపట్టారు. రూ.40 లక్షల విలువైన పనులు పూర్తయినట్లు సమాచారం. సచివాలయ భవనం నిర్మాణంలో సుమారు 8 గజాలు స్థలం డీవియేట్ అయినట్లుగా, అది కూడా పుంతరోడ్డుగా నిర్ధారించినట్టు సమాచారం. రాజమహేంద్రవరం రూరల్ మండలం ధవళేశ్వరం, కడియం మండలం వేమగిరి సరిహద్దు ప్రాంతం కావడంతో అప్పట్లో ఇరు మండలాల రెవెన్యూ అధికారులు జాయింట్ సర్వే చేసి స్థలాలను గుర్తించి ఉంటే ఈ సమస్య వచ్చేదికాదని కొందరు వాదన. దీనిపై కడియం తహశీల్దార్ ఎ.సుజాత మాట్లాడుతూ వేమగిరి గట్టు ప్రాంతం సర్వే నెంబర్ 354లో గల సుమారు 6 సెంట్ల ప్రభుత్వ భూమిని గుర్తించి రెండు భవనాల నిర్మాణ నిమిత్తం సంబంధిత అధికారులకు గతంలోనే అప్పగించామన్నారు. తదుపరి ఇటీవల ఒక వ్యక్తి దరఖాస్తు చేసుకోవడంతో మరల సర్వే చేసి భవన నిర్మాణాలు డీవియేట్ అయినట్లుగా గుర్తించి, సంబంధిత అధికారులకు నోటీసులు ఇచ్చామన్నారు. మండల పరిషత్, మండల ఇంజనీరింగ్ అధికారుల వివరణ కోరగా నిబంధనలు, సరిహద్దులకు లోబడి సర్దుబాటు చేసి భవన నిర్మాణాలు చేపట్టామన్నారు. రాజమండ్రి రూరల్, కడియం మండలాల రెవెన్యూ అధికారులు జాయింట్ సర్వే చేయాల్సి ఉందన్నారు.

భూమి పూజ చేస్తున్న ఎంపి భరత్, మాజీ ఎంఎల్ఎ రౌతు, అజ్జరపు వాసు

బర్మాకాలనీలో రామాలయం పునఃప్రతిష్టాపన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలోని 48వ డివిజన్ బర్మా కాలనీలో శ్రీ విష్ణేశ్వర కోదండరామ సుబ్రహ్మణ్య సాయి సహిత ఆలయ పునఃప్రతిష్టాపన శుక్రవారం జరిగింది. ఎంపీ భరత్‌రామ్, వైసిపి అర్బన్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్, మాజీ ఎంఎల్ఎ రౌతు సూర్యప్రకాశరావు, సిటీ ఛానల్ ఎండి పంతం కొండలరావు, ప్రముఖ పారిశ్రామికవేత్త బివిఎన్.రెడ్డి, వైసిపి నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, మాజీ కార్పొరేటర్లు మేకావారి సత్యనారాయణ, మానే దొరబాబు, స్వర్గాంధ్ర నిర్వాహకులు డాక్టర్ గుబ్బల రాంబాబు, తదితరులు పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్, మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు మాట్లాడారు. పురాతన కాలం నాటి ఈ ఆలయం శిథిలావస్థకు చేరుకుందన్నారు. దాని స్థానంలో ఆలయాన్ని పునఃప్రతిష్టాపన చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని తలపెట్టామన్నారు. ఈ కార్యక్రమం సిద్ధాంతి సత్యనారాయణ, తాడేపల్లిగూడెం రామశర్మ సారథ్యంలో జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు రేలంగి హరీష్, పందిరి వీరబాబు, డి.జగదీష్, తామాడ దుర్గాప్రసాద్, లోకేష్, స్థానికులు ఎల్‌విసి కన్నారావు, కుంచే శేఖర్, బంటి, గెద్దం శ్రీను, బుజ్జి, ధనరాజు, వేణు, వినయ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కోతకు సిద్ధమైన వరిచేలు

- దళారుల ప్రమేయం తగ్గించాలన్న రైతులు
- రవాణ, హమాలీ ఛార్జీలు రైతులకు చెల్లించాలని డిమాండ్

ప్రజాశక్తి-రామచంద్రపురం

అనేక ఒడిదుడుకులు తట్టుకుని నిలిచిన తొలకరి వరి చేలు పంటకాలం పూర్తయి కోతకు సిద్ధమయ్యాయి. కె.గంగవరం మండలంలోని 16,ఎకరాల్లోనూ, రామచంద్రపురం మండలంలోని 18 వేల ఎకరాల్లోనూ తొలకరి పంటలు కోతకు సిద్ధమయ్యాయి. ప్రస్తుతం వాతావరణం పంటలకు అనుకూలించినప్పటికీ అల్పపీడన ద్రోణి ప్రభావంతో గత రెండు రోజులుగా వర్షాలు కురవడంతో కోతలు మరో వారం పాటు వాయిదా పడే అవకాశం ఉంది. నవంబర్ 12 నుండి కోతలు ముమ్మరంగా ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అయితే తొలకరి పంటకు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ఏర్పాటు చేయకపోవడంతో రైతన్నలు అయోమయానికి గురవుతున్నారు. దీనితోపాటు ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధర రైతులకు గందరగోళం కలిగిస్తోంది. రైతులు ధాన్యం ట్రాన్స్‌పోర్ట్, హమాలీ చార్జీలు కలిపి బస్తాకు రూ.80 ఖర్చు అవుతుంది. దీనినే రైతుల వద్ద నుండి కొనుగోలు దారులు వసూలు చేస్తున్నారు. అయితే ప్రభుత్వం హమాలీ ఛార్జీలు, ట్రాన్స్‌పోర్ట్‌కు రూ.37 చెల్లిస్తుండగా దాన్ని కూడా ధాన్యం వ్యాపారులే తీసుకుంటున్నారని దీంతో ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న రాయితీలు వర్తించడం లేదని పలువు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోలులో పేరుకు మాత్రమే పిఎసిఎస్ లు వ్యవహరిస్తున్నాయని, గ్రామంలో గల కొనుగోలుదారులే ధాన్యం సేకరించి లాభాలను అర్జిస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న ట్రాన్స్‌పోర్ట్, హమాలీ చార్జీలు వారికే వెళ్తున్నాయన్నారు. వీటిని రైతులకు అందేలాగా అధికారులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు. లేకుంటే రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం మద్దతు ధర ప్రకటించాలని, దళారులకు ప్రభుత్వం అందించే రాయితీలు వెళ్లకుండా అందకుండా రైతులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వారి ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

వరిచేలు

ఓటు నమోదుపై అవగాహన

ప్రజాశక్తి-అయినవిల్లి

ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని తహశీల్దార్ నాగ లక్ష్మమ్మ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చేపట్టిన ఓటర్ల నమోదు ఈ నెల 4,5 తేదీల్లో నిర్వహించే ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. 18 ఏండ్లు నిండిన వారు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. పై తేదీలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అయినవిల్లి మండలం లోని ప్రతి పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవెల్ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ లో ఏ విధమైన అభ్యంతరాలు ఉంటే సరైన ధ్రువపత్రాలు తో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

అవగాహన కల్పిస్తున్న తహశీల్దార్ నాగ లక్ష్మమ్మ

అగ్ని ప్రమాద బాధితునికి లయన్స్ క్లబ్ సాయం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

రోళ్లపాలెం గ్రామంలో రాయుడు సత్తిబాబు తాటాకు ఇల్లు ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నికి ఆహుతి అయింది. బాధిత కుటుంబానికి శుక్రవారం రోళ్లపాలెంలో లయన్స్ క్లబ్ సభ్యులు సమకూర్చిన కిరాణా సరుకులు, 25 కేజీల బియ్యం ప్యాకెట్లు అందజేశారు. ప్రెసిడెంట్ లయన్ జివిఎస్ మల్లిబాబు మాట్లాడుతూ నిస్సహాయులకు సహాయం చేయడానికి లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందన్నారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ లయన్ చిక్కాల సతీష్, లయన్ పట్నాల వెంకటరమణ, లయన్ షేక్ నౌషాద్, లయన్ గుమ్మళ్ళ తాతయ్యకాపు, గ్రామస్తులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేస్తున్న క్లబ్ సభ్యులు

విజేతలకు బహుమతులు అందజేసిన దృశ్యం

వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

పోలీస్ అమర వీరుల వారోత్సవాలను పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మండలంలోని మెయిన్ డిగ్రీ కాలేజ్, పలుస్కూళ్లలో సిఐ వి.దుర్గారావు, ఎస్ఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు, డిబేట్ నిర్వహించారు. వీటితోపాటు రామచంద్రపురం సర్కిల్ సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు రామచంద్రపురం డిఎస్‌పి టిఎస్ఆర్ కె.ప్రసాద్ చే బహుమతులుఅందజేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఎంపి చింతా అనురాధ సమకూర్చిన రూ.5 లక్షలతో గొల్లవిల్లి పంచాయతీ అశోక్ నగర్ దళితపేటలో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం సర్పంచ్ దూరి శ్రీధర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంగ కనకదుర్గ, పంచాయతీ వార్డు సభ్యులు దొంగ శ్రీను, చెప్పెడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

గోగిపేటలో డ్రెయినేజీ నిర్మాణ పనులు

ప్రజాశక్తి-కొత్తపేట

గ్రామ సచివాలయ నిధులతో నిర్మించే డ్రైనేజీ నిర్మాణ పనులను శుక్రవారం జెడ్‌పిటిసి సభ్యురాలు గూడపాటి రమాదేవి, సర్పంచ్ బూసి విజయలక్ష్మిలు ప్రారంభించారు. గోగిపేటలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించిన ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డికి ఈ సమస్యలను గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆయన స్పందించి గ్రామస్తులు ఇచ్చిన హామీ ప్రకారం సచివాలయం పరిధి నిధులు నుంచి సుమారు రూ.4లక్షలతో డ్రైన్ నిర్మాణ పనులను ప్రారంభించారు.

నేటి నుంచి ఓటర్ల ప్రత్యేక నమోదు

యానాం : పుదుచ్చేరిప్రభుత్వంగా అక్టోబరు 27న ప్రారంభించిన ఓటర్ల నమోదు ప్రక్రియలో భాగంగా ఈ శని, ఆదివారాల్లో యానాంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం జరుగుతుందని పుదుచ్చేరి ప్రధాన ఎన్నికల అధికారి పి.జవహర్ తెలిపారు.ఈ అవకాశాన్ని యువత, ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

బాణసంచా తయారీ కేంద్రాల పరిశీలన

బిక్కవోలు : బలభద్రపురం, బిక్కవోలు గ్రామల్లో బాణాసంచా సామాగ్రిని తయారు చేసే కేంద్రాలను అనపర్తి అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి, బిక్కవోలు తహశీల్దార్ పోసిబాబు, ఎస్ఐ బుజ్జిబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా బాణా సంచా తయారు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కేంద్రాల్లో నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు.

పూర్తి స్థాయిలో నాణ్యతా ప్రమాణాల నిర్ధారణ

సామర్లకోట రూరల్ : జిల్లాలో రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత విషయములో మోసపోకుండా పూర్తిస్థాయిలో నిర్ధారణ చేసేందుకు చర్యలు చేపట్టామని జెసి ఇలక్కియా తెలిపారు. ఇందు కోసం 275 టెక్నికల్ అసిస్టెంట్లు, 275 మంది ఆపరేటర్లను నియమించామన్నారు. శుక్రవారం పి.బి.దేవంలో ఆమె మాట్లాడారు. ఆర్‌బికెలు, రైసు మిల్లుల వద్ద ఒకే రకమైన తేమశాతం చూసే యంత్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఆర్‌బికె వద్ద నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు మాత్రమే పరిగణిస్తారన్నారు. మిల్లరు ఏమైనా నాణ్యతకు సంబంధించిన అంశాలు లేవనెత్తితే మిల్లు వద్ద ఉన్న కస్టోడియన్ అధికారి, మండల స్థాయి సిబ్బంది వాటిని పరిష్కరిస్తారన్నారు. ఒకసారి ఎఫ్‌టిఒను రైతుకు అందించిన తరువాత రైతు మిల్లుకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. మద్దతు ధర కల్పించడంతో పాటు, గోనె సంచుల వినియోగానికి, హమాలీలకు, రవాణాకు అయ్యే ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. మిల్లుకు పంపిన వాహనంలో ధాన్యాన్ని 3 గంటల్లోగా అన్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. జిపిఎస్ అమర్చిన వాహనాలను ధాన్యం రవాణాకు వినియోగించరాదన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ పుష్పమణి, ఎడిఎ జివి.పద్మశ్రీ, జిల్లా టెక్నికల్ అధికారి విజయ రాజు, ఎంపిడిఒ, తహశీల్దార్, ఎఒ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రక్షణ భేరి పోస్టర్ ఆవిష్కరణ

ఏలేశ్వరం : అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం నవంబర్ 15న విజయవాడలో నిర్వహించే ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను విజయవంతం కోరుతూ ప్రత్తిపాడులో పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకుడు రొంగల ఈశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్.శ్రీను, ఎస్.సత్తిబాబు, కె.సతీష్, పి.రమణ, సురేష్, వరలక్ష్మి ఉన్నారు.

9 వరకు వల్లభ స్వామి దర్శనం నిలిపివేత

పెద్దాపురం : మండలంలోని తిరుపతిలోని శృంగార వల్లభస్వామి ఆలయ గర్భాలయంలో మరమ్మతులు కారణంగా ఈనెల 9 వరకు మూల విరాట్ దర్శనం నిలిపి వేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పులి నారాయణమూర్తి తెలిపారు. అప్పటివరకు ఉత్సవమూర్తులతో దర్శనం ఏర్పాటు చేశామన్నారు. 10వ తేదీ నుంచి యథావిధిగా మూలవిరాట్ దర్శనం ఉంటుందన్నారు. యాత్రికులు, భక్తులు గమనించాలన్నారు.

ఆదిత్యలో '5జి సర్వీసెస్‌'పై శిక్షణ

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీలో శుక్రవారం 5జి రంగంలో వినియోగించే 5జి అప్లికేషన్, వినియోగించే పద్ధతిపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇసిఇ విభాగానికి చెందిన డాక్టర్ తాతబాబు ఆధ్వర్యంలో శిక్షణ అధిపతిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస్‌రెడ్డి, ఐఐసి కన్వీనర్ డాక్టర్ పి.ఎస్.రంజిత్, కో-ఆర్డినేటర్ డాక్టర్ అనిల్‌కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ వి.సునీత పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ విభాగం కోసం
సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ విభాగం కోసం
సెల్: 94900 99189

జర్నలిజం పట్ల ఆసక్తి, సామాజిక స్పృహ ఉన్నాయా?
మీరు విన్నదీ కన్నదీ పది మందితో పంచుకుందామనుకుంటున్నారా?
ప్రజాశక్తి
అయితే దరఖాస్తు పంపండి
దినపత్రికలో పనిచేసేందుకు క్రింద తెలిపిన కేంద్రాల్లో విలేకర్లు కావలెను
విలేకర్లు కావలెను
◆ రాజమండ్రి సిటీ ◆ రాజమండ్రి కార్పొరేషన్ ◆ రాజమండ్రి క్రైం
◆ కోరుకొండ ◆ రంగంపేట ◆ కిర్లంపూడి ◆ కాజులూరు
◆ కాకినాడ కార్పొరేషన్ ◆ కాకినాడ భానుగుడి ◆ పెద్దాపురం రూరల్
◆ తుని ◆ తుని రూరల్ ◆ తొండంగి ◆ ప్రత్తిపాడు ◆ గొల్లప్రోలు ◆ పి.గన్నవరం
◆ ముమ్మిడివరం ◆ అల్లవరం ◆ రాయవరం ◆ కె.గంగవరం ◆ మలికిపురం
◆ రాజోలు ◆ అనపర్తి ◆ నిడదవోలు రూరల్
విలేకర్లకు అర్హత
ఇంటర్ ఉత్తీర్ణత, జర్నలిజం పట్ల ఆసక్తి, సమస్యల పట్ల అవగాహన
ఆసక్తి గలవారు పూర్తి వివరాలతో బయోడేటాను మెయిల్ చేయాలి
prajagodavari@gmail.com
సంప్రదించాల్సిన నెంబర్లు 92918 01804, 94900 99169

ఆటో వర్కర్ల యూనియన్ జిల్లా సమావేశం

ప్రజాశక్తి-అమలాపురం

ఆంధ్ర ఆటోవాలా ఆటో వర్కర్స్ యూనియన్ అమలాపురం 9 సెంటర్ కమిటీ మెంబర్స్ విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం ఈదరపల్లి లో జరిగింది. అమలాపురం ఆఫీసులో జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు వాసంశెట్టి సత్తిరాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా ఎఐటియుసి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కెఎస్.బాబు హాజరయ్యారు. ముఖ్యంగా జిల్లా యూనియన్ సమావేశంలో మండలం, డివిజన్ స్థాయిలో, ఆటో యూనియన్ నూతన కమిటీలు నియామకం ఉండాలని తీర్మానించారు. ఆ ప్రకారంగా డివిజన్ స్థాయి కమిటీ సభ్యులకు సమావేశం ఏర్పాటు చేశారు. కెఎస్.బాబు ప్రసంగించారు. ఈసందర్భంగా పలు తీర్మానాలు చేశారు. యూనియన్ కార్యకలాపాలు, అమలాపురం స్థాయిగా నూతన కమిటీలు ఎన్నికయ్యాయి. మాసెంచుకు ఒక తాత్కాలిక కమిటీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సత్తిరాజు సమక్షంలో నియమించారు. బొలిశెట్టి శంకర్, ఎఐటియుసి నాయకుడు ఈ కమిటీకి తాత్కాలిక కన్వీనర్ గా నియమిస్తూ కమిటీ సభ్యులుగా రాయుడు ప్రసాద్, కర్రి భీమరాజు,, బొక్క నాని, రావూరి రాంబాబు, పదుచూరి చిన్న తదితరులను వీరిని కమిటీ సభ్యులుగా నియమిస్తూ తీర్మానించారు.

మహారాజశ్రీ రాజమండ్రి 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెం. 448/2017

పిటీషన్:
1) టేకి రాము
2) టేకి కుమారి ...వాదులు

VS

1) కాలేపు వరలక్ష్మి (డెడ్)
2) వై.దుర్గా భవాని
3) యు.పద్మావతి
4) కె.వి.వి.నాగరాజు ...ప్రతివాదులు

పై నెంబరు దావాలో మీరు 3వ ప్రతివాది అయిన ఉన్నారు. కోర్టు ద్వారా మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు పుచ్చుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా తప్పి పంపించుచున్నారు. కావున ఈ ప్రకటన ప్రకారంగా నిమిత్తం శ్రీ కోర్టు వారు వాయిదా ది. 20-11-2023వ తేదీన వేసినారు. కావున మీరు ది.20-11-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేనిచో మీ పరోక్షమునందు తీర్మానించబడును అని మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 20-11-2023

శ్రీ తోట వెంకటేశ్వరరావు
శ్రీ కొలసాని కనకదుర్గ
శ్రీ తోట పవన్ కళ్యాణ్
అడ్వకేట్స్, కొవ్వూరు.
సెల్: 73969 17878